# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పాఠశాల విద్య
## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసన ఫలితాలు

**తరగతి : 8** **విషయం: తెలుగు**

### వినడం, మాట్లాడడం
* విభిన్న విషయాలకు సంబంధించిన వివిధ రచనలను చదివి చర్చిస్తారు. ఉదా: పాఠ్యపుస్తకంలో నన్నయ గురించి చదివి, ఆయన రచించిన పుస్తకాన్ని చదివి చర్చిస్తారు.
* చదివిన విషయాలను మననం చేసుకుంటూ మెరుగ్గా అర్థం చేసుకునేందుకు ప్రశ్నిస్తారు.
* బోధనా భాషలోని వివిధ రకాల పఠన సామాగ్రిని (వార్తాపత్రికలు, కథలు, విషయ విశ్లేషణలు, ఇంటర్నెట్‌లోని పబ్లిషింగ్స్... మొ॥వి) అర్థం చేసుకుంటూ చదివి, వాటిలో తమకు నచ్చిన, నచ్చని అంశాలపై వ్యాఖ్యలు, అభిప్రాయాలకు మౌఖికంగా కానీ లిఖిత రూపంలో గానీ (సాంకేతిక, బ్రెయిల్ లిపులలో) వ్యక్తపరచగలరు.
* తన పరిసరాలలోని జానపద గీతాలు, కథలు గురించి చెపుతారు.
* వివిధ సున్నితమైన అంశాల విషయాల గురించి (ఉదా॥ జాతిమత, కుల, వర్ణ, లింగ వివక్షలు,ఆచారవ్యవహారాలు వంటివి) తమ మిత్రులతో, ఉపాధ్యాయులతో లేదా కుటుంబ సభ్యులతో చర్చిస్తారు, ప్రశ్నిస్తారు.
  (ఉదా॥ తమ వీధిలోని ప్రజలు పండుగల జరుపుకునే విధానాల గురించి మాట్లాడుట, ప్రశ్నించుట చేయగలరు )
* ఏదైనా ఒక విషయాన్ని గురించి సమర్థిస్తూ లేక విభేదిస్తూ సరైన కారణాలతో వివరించగలుగుతారు. అభిప్రాయం స్పష్టంగా చెప్పగలుగుతారు.
* మిత్రులతో చర్చలలో చురుకుగా పాల్గొంటారు.
* భావాలను, ఆలోచనలను వ్యక్తీకరించగలుగతారు.

### చదవడం
* బోధనా భాషలోని వివిధ రకాల పఠన సామాగ్రిని (వార్తాపత్రికలు, కథలు, విషయ విశ్లేషణలు,ఇంటర్నెట్ లోని పబ్లిషింగ్స్... మొ॥వి) అర్థం చేసుకుంటూ చదివి, వాటిలో తమకు నచ్చిన, నచ్చని అంశాలపై వ్యాఖ్యలు, అభిప్రాయాలకు మౌఖికంగా కానీ లిఖిత రూపంలో గానీ (సాంకేతిక, బ్రెయిలీ లిపులలో) వ్యక్తపరచగలరు.
* అపరిచిత ప్రదేశాలను, సంఘటనలను గురించి చదివి ఊహించుకుంటారు. వారిమనసులో ముద్రపడ్డ మౌలిక భావాలని,ఆలోచనలని మౌఖికంగా లేదా లిఖిత (సాంకేతికలిపి/బ్రెయిల్ లిపి) రూపంలో వ్యక్తపరుస్తారు.
* వివిధరకాల పఠన సామాగ్రి (కథలు, కవితలు, వ్యాసాలు, రిపోర్టులు,నివేదికలు) సంస్మరణలు, హాస్యకదంబాలు) చదివి పాఠ్యాంశాలను సూక్ష్మంగా పరిశీలిస్తూ వాటిని విశ్లేషణ, అంచనాల ద్వారా ముఖ్యాంశాలని గ్రహిస్తారు.
* ఏదేని రచనలను చదివిన తర్వాత దానిలో చెప్పబడిన సామాజిక విలువలను గురించి చర్చిస్తారు. వాటికి కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఉదా: తమ చుట్టు పక్కల ఉన్న కుటుంబాల నేపథ్యాలనూ, ఆచార వ్యవహారాలను గురించి ఆలోచిస్తూ ఇలా ప్రశ్నించవచ్చు. సలీం కాకా ఇంటిలోనిఆడవారు బురఖాలో ఎందుకు ఉంటున్నారు? (లేదా) రామయ్య తాత తన మనుమరాలిని ఎందుకు చదివించడం లేదు?
* అపరిచిత, పరిచిత విషయాలను చదివి అవగాహన చేసుకొని జవాబులు రాయగలుగుతారు.
* విభిన్న అంశాలకు సంబంధించిన శీర్షికలను ఆలోచించి, సూచించగలుగుతారు.

### వ్రాయడం
* వివిధరకాల పఠన సామాగ్రి (కథలు, కవితలు, వ్యాసాలు,నివేదికలు సంస్మరణలు, హాస్యకదంబాలు) చదివి పాఠ్యాంశాలను సూక్ష్మంగా పరిశీలిస్తూ వాటిని విశ్లేషణ, అంచనాల ద్వారా ముఖ్యాంశాలని గ్రహిస్తారు.
* అనుభూతులు, ప్రతిస్పందనలు, అనుభవాల గురించి సొంత మాటలలో వ్రాయగలుగుతారు.
* అభిప్రాయాలు సూటిగా, స్పష్టంగా, స్వంత మాటల్లో వ్రాయగలుగుతారు.
* సమస్యలకు పరిష్కారాల గురించి ఆలోచించి, సూచనలను వ్రాయగలుగుతారు.
* పాఠ్యాంశంపై సంపూర్ణ అవగాహనతో, ఒక అంశాన్ని గురించి సమర్థిస్తూ లేదా విభేదిస్తూ వ్రాయగలుగుతారు.

### పదజాలం
* ఒక పాఠాంశాన్ని చదివేటపుడు దాన్ని అర్థం చేసుకునేందుకు అవసరాన్ని బట్టి తోటి విద్యార్థుల లేదా ఉపాధ్యాయుల సహాయంతీసుకుంటారు, సందర్భానుసారంగా పదకోశము/విశ్వకోశము మానచిత్రము/మ్యాప్/అంతర్జాలము లేదా ఇతర పుస్తకముల సహాయము కూడాతీసుకుంటారు.
* పర్యాయపదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, తెలుసుకొని ప్రయోగించగలుగుతారు.
* జాతీయాలు, సామెతల అర్థాలను తెలుసుకొని వాక్యాలలో ప్రయోగించగలుగుతారు.

### ప్రశంస
* వివిధ పాఠాంశాలలో ఉపయోగించిన పదాలు, జాతీయాలు, లోకోక్తులు చదివి అర్థం చేసుకుంటూ వాటిని ప్రయోగిస్తారు.
* విభిన్న రచనలను చదువుతూ వాటి రచనా విధానాన్ని ప్రశంసించగలుగుతారు. తమ స్థాయి ననుసరించి మౌఖిక, లిఖిత (బ్రెయిల్ /సాంకేతిక లిపులలో) వాటి గురించి తమభావాలను వ్రాత పూర్వకంగా వ్యక్తపరుస్తారు.
* లింగ,వర్గ,కుల, మత భేదాలను పాటించకుండా సామర్థ్యాలను ప్రశంసించగలుగుతారు.
* కవులు, వ్యక్తుల గొప్పదనాన్ని ప్రశంసిస్తారు.

### భాషను గురించి తెలుసుకుందాం
* వ్యాకరణములోని సంధులు, సమాసాలు, అలంకారాలు, చంధస్సు వాక్యభేదాలు గుర్తించగలుగుతారు.
* అలంకారాలు, ఛందస్సు పై అవగాహన పెంచుకొని లక్ష్యలక్షణ సమన్వయం చేయగలుగుతారు.

### సృజనాత్మకత
* కథలు, కవితలు..మొ॥నవి చదివి వాటి రచనా విధానాలు, శైలులను గుర్తిస్తారు.
  ఉదా: వర్ణనాత్మక రచన, విశ్లేషణాత్మక రచన, భావాత్మక రచన, ప్రకృతి చిత్రణ ... మొ॥నవి.